

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 02 మార్చి 2025

# యూరప్ సేన పోస్టర్ ఆవిష్కరించిన నాగబాబు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, మార్చ్ 14 పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరగనున్న విషయం విధితమే. ప్రపంచవ్యాప్తంగా జనసేన శ్రేణులు జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించుకుంటారు. ఆ వేడుకలలో భాగంగా యూరప్ సేన ఆధ్వర్యంలో యూరప్ లోని జర్మనీ, ఐర్లాండ్, ఫిన్లాండ్ మరియు పోలాండ్ దేశాలలో మార్చ్ 15 వ తేదీన జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో భాగంగా వేడుకకు సంబందించిన పోస్టర్లను శనివారం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు పిఏసి సభ్యులు కొణిదెల నాగబాబు ఎన్నారై జనసేన నాయకులు, యూరప్ సేన సభ్యులు మరియు జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం యూరప్ సేన చేస్తున్న పలు అంశాలపై మరియు యూరప్ లో జనసేన పార్టీ బలోపేతం చేయడం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్మనీ ఎన్నారై నాయకులు చంద్రమోహన్ శివాల, చిక్కాల రాజకుమార్, ఇటలీ జనసేన నాయకులు గుగ్గిలపు రమేష్, వీరమహిళ సుధ గుగ్గిలపు మరియు నాయుడు నిమ్మకాయల పాల్గొనడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 02 మార్చి 2025

ADITYA HOSPITALS
ఆదిత్య హాస్పిటల్స్
మల్టీ స్పెషాలిటీ క్లినిక్
Dr. SATHEESH KUMAR ADDANKI MBBS, MD, DNB, FCD PHYSICIAN & DIABETOLOGIST
Dr. VENEELA PASUPULETI MBBS, DGO, DNB GYNAECOLOGIST & OBSTETRICIAN
Our Services
- Specialized Diabetic Care
- Diabetic Foot /wound Care
- Pregnancy / Infertility
- Women Health Problems
- Covid Care / Home Quarantine Package
- Health Checkup / Cancer Screening
- Elderly Care / BP / Thyroid Disorders
- Asthma, Heart, Kidney & Liver Diseases
LAB / ECG / 2D ECHO / Pharmacy Services
Home Blood Sample Collection 720 720 0605
- Covid Home Quarantine Care
- Online Video Consultation
- For Appointments / Emergency +91 720 720 0604 / 05
TIMINGS: Mon to Sat : 9am-2pm & 5pm-9pm Sun: 10am-12pm (Appointments Only)
MIG - 281, Mahaveer Towers, Near Preeti Urology Hospital, Road No.4, KPHB, Hyderabad - 500 072

## కలసికట్టుగా పని చేద్దాం

# ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం



* పిఠాపురం సభపైనే యావత్ దేశం చూపు
* నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు
* అలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో కూర్చొని లబోదిబోమంటున్నాడు
* జనసేన ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీల సమావేశంలో పార్టీ పీఏసీ ఛైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉన్నదని, సభను జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హోలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అన్నట్లు మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో శనివారం కాకినాడలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుంచి ఎన్నికైన ఎంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ లు, పీఓసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, ఆటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఏనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం. ఈ విజయం వెనుక శ్రీ పవన్ కళ్యాణ్ గారి కష్టం, త్యాగం ఎంతో ఉంది. గత వైసీపీ పాలనలో ఆయన్ను ఎంతలా టార్గెట్ చేశారో మనకు తెలుసు. వ్యక్తిగతంగా దూషించారు. ఈ రోజు మనమే అధికారంలో ఉన్నా దూషణపర్వం మాత్రం ఆగడం లేదు. పదవి ఉందనే అహంకారంతో ఆనాడు కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి నడిరోడ్డు మీద ఎలాంటి వ్యాఖ్యలు చేశారో మనందరికి తెలుసు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన పాపానికి జన సైనికులు, వీరమహిళలపై దాడి చేయించి, అక్రమ కేసులు బనాయించాడు. ఇప్పటికీ జన సైనికులు, వీర మహిళలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అమరావతి రైతుల సమస్యలు చెప్పడానికి ఢిల్లీ వెళ్లిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఈ విషయం తెలియగానే కాకినాడకు బయలుదేరారు. మీరు వస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని అప్పటి డీజీపీ ఆంక్షలు విధిస్తే... అరెస్టు చేసుకుంటే చేసుకోండి అని మొండి పట్టుదలతో కాకినాడ వచ్చి బాధితులను పరామర్శించారు. పార్టీ నాయకులు, జనసైనికుల కోసం ఆయన ఎలా నిలబడతారో తెలిపే ఒక ఉదాహరణ ఇది. ఆయన ఏనాడు తన స్వార్థం కోసం ఆలోచించలేదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మాత్రమే ఆలోచిస్తారు. ఈ రోజు ఇంతమంది శాసనసభ్యులుగా, ఎంపీలుగా, మండలి సభ్యులుగా, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లుగా ఉన్నామంటే దానికి నూటికి నూరు శాతం శ్రీ పవన్ కళ్యాణ్ గారే కారణం. ఆయన ఇచ్చిన గుర్తింపే ఇదంతా.

* ఐదేళ్లపాటు దుర్మార్గంగా పాలించారు



వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పూర్తిగా నష్టపోయింది. బటన్లు నొక్కుతున్నాం.. నొక్కుతున్నామని చెప్పి రాష్ట్ర భవిష్యత్తును తొక్కేశారు. పాలనపై ఏదైనా ప్రశ్నిస్తే చాలు కేసులు పెట్టి భయపెట్టారు. అలాంటి పరిస్థితుల్లో కూడా జనసేన పార్టీ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా మత్స్యకారుల సమస్యలపై మత్స్యకార అభ్యున్నతి యాత్ర చేపట్టాం. కాకినాడ నుంచి నరసాపురం వరకు పాదయాత్ర చేశాం. మత్స్యకారుల కడుపుకొట్టే 217 జీవో ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు చించేశారు. రోడ్ల దుస్థితిపై గుడ్ మార్నింగ్ సీఎం సార్ అనే డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టాం. గుంతల రోడ్లను ప్రజల ముందుపెట్టాం. వైసీపీ పాలనలో రోడ్లు ఎంతలా నాశమయ్యాయి అంటే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కేవలం గుంతలు పూడ్చడానికే రూ.1600 కోట్లు ఖర్చు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలబడ్డాం. అన్నపూర్ణలాంటి గోదావరి జిల్లాలోనే 42 మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. జలజీవన్ మిషన్ పథకం కింద కేంద్రం రూ.14,500 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే... వీళ్లు కేవలం రూ.2250 కోట్లు మాత్రమే ఉపయోగించుకున్నారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రధాని నరేంద్ర మోదీ గారిని అభ్యర్థించి మరో నాలుగేళ్లు గడుపు పొడిగించేలా చేశారు. ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటూనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మన రాష్ట్రంలో రైతే రాజు అంటారు. అలాంటి రైతులను కూడా మోసం చేశారు. వారికి రావాల్సిన రూ.1600 కోట్ల ధాన్యం బకాయిలను పెండింగ్ పెట్టి వెళ్లిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో బకాయిలు చెల్లించింది. ధాన్యం కొన్న 24 గంటల్లోనే అన్నదాత ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోంది.

* రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు. పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

* హీరోలు కాదు జీరోలు అవుతారు

శ్రీ పవన్ కళ్యాణ్ గారిని వ్యక్తిగతంగా దూషించడం అందరికీ ఫ్యాషన్ అయిపోయింది. ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఏ విధంగా మాట్లాడారో మనం చూశాం. నోరుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు. ఇలా మాట్లాడినందుకే ఒక వ్యక్తి జైల్లో కూర్చొని లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం మారినా నోటికొచ్చినట్లు మాట్లాడే వారిని వదిలిపెట్టాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే వారిపై బురద జల్లాలని చూస్తే మీరు హీరోలు అవ్వరు... జీరోలు అవుతారు. పార్టీ, నాయకుడిని కించపరిచేలా ఎవరు మాట్లాడినా జనసైనికులు, వీర మహిళలు కచ్చితంగా ఖండించాలి. అయితే దానికి సరైన పద్ధతి ఎన్నుకోవాలి.

* ఈ నెల 8 నుంచి కాకినాడలో కంట్రోల్ రూమ్

ఆవిర్భావ సభ కోసం పని చేయాలనుకునే ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాం. సభ నిర్వహణకు 14 కమిటీలు వరకు నియమించాం. ఇందులో 254 మంది వరకు సభ్యులున్నారు. కమిటీల్లో పేరు లేకపోయినంత మాత్రాన మీరు పని చేయొద్దని కాదు. ప్రతి ఒక్కరు పనిచేస్తేనే సభ విజయవంతం అవుతుంది. ఆవిర్భావ సభకు సమయం చాలా తక్కువగా ఉంది. పనులు ఇవాళ సాయంత్రం భూమి పూజ నిర్వహించి మొదలుపెడతాం. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తాం. ప్రతి కమిటీతో మాట్లాడి మార్గదర్శకాలు ఇస్తాం. కమిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి సభను జయప్రదం చేయాలి. కమిటీల వారీగా వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని సమాచారం పంచుకోవాలి. పిఠాపురం వేదికగా నిర్వహిస్తున్న ఈ సభలో కమిటీ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు 160 మంది సిద్ధంగా ఉన్నారు. అవసరమైన వారు వీళ్లను వారి కమిటీల్లో సభ్యులుగా చేర్చుకోవచ్చ'ని అన్నారు.

* ఇది కీలక సభ... విజయవంతం చేద్దాం : పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం అనంతరం నిర్వహిస్తున్న సభ కావడంతో ఇది మనందరికీ కీలక సభ. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి దీనిని విజయవంతం చేద్దాం. ముందు ప్లీనరీగా చేద్దామని అనుకున్నాం. అయితే అసెంబ్లీ సమావేశాలు పక్కన పెట్టాల్సి వస్తుందని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒప్పుకోలేదు. పార్టీని బలోపేతం చేసే విధంగా సభ నిర్వహణ ఉంటుంది. పార్టీ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేస్తారన్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కాకినాడ నగర అధ్యక్షుడు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, శాసన సభలో ప్రభుత్వ విప్ లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్, జనసేన ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మెన్లు, పార్టీ నేతలు, మహిళ నేతలు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




ఆదివారం, 02 మార్చి 2025

## జనసేన ఆవిర్భావ సభ వేదిక నిర్మాణానికి భూమి పూజ

* పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి భూమి పూజ చేసిన మంత్రి  నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభకు సన్నాహాలు మొదలయ్యాయి. సభా ప్రాంగణం వద్ద వేదిక నిర్మాణం పనులను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శనివారం సాయంత్రం భూమి పూజ చేసి ప్రారంభించారు. పార్టీ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుడు, ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యవర్గం, ఆవిర్భావ సభ నిర్వహణ కమిటీ సభ్యులతో కలసి పనులకు శ్రీకారం చుట్టారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య భూమి పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం తర్వాత నిర్వహిస్తోన్న తొలి ఆవిర్భావ సభ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్తుంది. న భూతో న భవిష్యత్ అనే విధంగా ఏర్పాట్లు చేయాలని నాయకులకు శ్రీ మనోహర్ గారు సూచించారు. భూమి పూజకు ముందు సభా ప్రాంగణం అంతా కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమాల నిర్వహణ విభాగానికి పలు సూచనలు చేశారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు. లక్షలాదిగా తరలి వచ్చే పార్టీ శ్రేణులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సభా ప్రాంగణం దగ్గర ద్వారాలను ఏర్పాటు చేయాలని, సభ వేదికకు దారి తీసే ప్రతి మార్గం జనసేన ఫ్లెక్సీలతో అలంకరించాలని, కూడళ్లలో పార్టీ తోరణాలు కట్టాలని పబ్లిసిటీ, డెకొరేషన్ కమిటీలకు సూచనలు చేశారు.





## డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయం 135వ వారం



శతఘ్ని న్యూస్: జనసేన అధినేత & ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణెదల పవన్ కళ్యాణ్ పిలుపు, ప్రజాసేవ స్ఫూర్తితో నాటి జిల్లా జనసేన అధ్యక్షులు & నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరిజిల్లా జనసేన కార్యదర్శి & సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతుల అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. శనివారం ఉచిత అన్నపానీయ సదుపాయంను రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 700 మందికి కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లం కిషోర్, సఖినాల లచ్చబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను తదితరులు ఇతర రైతులు ఆహరపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు భోజన వసతి కల్పిస్తున్న మాతృసంస్థ అయిన సాయిప్రియ సేవాసమితికి 135వ వారం కూడా స్వచ్ఛందంగా ఉచితంగా సేవలు అందిస్తున్న వారిని సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణి ద్వారా అభినందించారు.

## మదనపల్లిలో ఎన్.టి.ఆర్ పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: మదనపల్లి పట్టణం ఏవి నాయుడు కాలనీ నందు నూతనంగా మంజూరైన కాలువలకు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని మార్చి నెలకి సంబంధించి లబిదారులందరికీ పెన్షన్ పంపిణీ చేసీన మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా, జనసేన రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, మున్సిపల్ చైర్మన్ మనూజ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుర్రప్ప నాయుడు, నవీన్ చౌదరి, డిపి 30 వ వార్డు ఇంచార్జి భాస్కర్, మస్తాన్. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం–జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా జనసేన ఆవిర్భావ సభ

**ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



శతఘ్ని న్యూస్: గుంటూరు, మార్చి 14 న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న జనసేన సానుభూతిపరులు ఈ సభకు రికార్డ్ స్థాయిలో తరలిరానున్నరన్నారు. శనివారం శ్రీనివాసరావుతోటలో ఛలో పిఠాపురం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అంటూ కొనియాడారు. అవినీతి, ఆరాచకం, దాష్టికం, కులమతాలతో కునారిల్లుతున్న రాజకీయ వ్యవస్థలో పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలతో ముందుకు సాగుతూ వ్యవస్థలో గొప్ప మార్పును తీసుకురావటం ముదావహమన్నారు. నిజాయితీ, నిబద్ధత, నిస్వార్ధ సేవ అనే పునాదులపై జనసేన నిర్మాణం జరిగిందన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు, ఉద్యమాలు చేసి వారికి కొండంత అండగా జనసేన శ్రేణులు నిలిచాయన్నారు. జనసేన ప్రస్థానం రాజకీయ లబ్ది కోసం కాదన్నారు. జనసేన చేసే ప్రతీ ఆలోచన, వేసే ప్రతీ అడుగు ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసమేనన్నారు. జగన్ మూర్ఖ పరిపాలన నుంచి ప్రజల్ని జనసేన విముక్తి చేసిందన్నారు. పోటీ చేసిన ప్రతీ చోట గెలిపించి రాజకీయ రంగ చరిత్రలో ఏ పార్టీకి ఇవ్వనంత గొప్ప మెజారిటీని ప్రజలు జనసేనకు ఇచ్చారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బాధ్యతతో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, మెహబూబ్ బాషా, మిద్దె నాగరాజు, కోలా అంజి, స్టూడియో బాలాజీ, వడ్డె సుబ్బారావు, నందూరి స్వామి, తాడికొండ శ్రీను, ఇల్లా చిరంజీవి, ఆలా గోవింద్, మాడుగుల నరసింహ రెల్లి, గోపిశెట్టి రాజశేఖర్, మహేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన వినుత కోటా



శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా, జి.డి నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తిరుపతి విమానాశ్రయం నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఘన స్వాగతం పలికడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యల పట్ల ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

ఆదివారం, 02 మార్చి 2025

# స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణదిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్: జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కార్యాలయంలో జరిగి ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ఎన్.డి.ఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2025-26 బడ్జెట్ ను రూ:3,22,359 కొట్ల రూపాయిలతో ఎంతో అద్భుతంగా ప్రవేశ పెట్టడం జరిగిందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దిశగా బడ్జెట్ను రూపొందిస్తూ, స్వర్ణాంధ్ర నిర్మాణం కొరకు అనేక నిధులను కేటాయించడం జరిగిందని. ఆంధ్రప్రదేశ్లో గల పేదవారికి నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ, వ్యవసాయాధారిత రంగాలకు, సామాజిక పెన్షన్లు కొరకు, ఉత్పాదకత రంగాలకు ప్రాదాన్యతనిచ్చి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూడా నిధులను కేటాయించిన వైనం స్వర్ణ అంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి పూనాదులను వేసినట్టు అయినదని అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కొరకు సామాజికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో అన్ని శాఖలకు, శాఖల వారీగా నిధులను కేటాయించడం జరిగిందని. సూపర్ 6 లో తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు భరోసా మరియు ఎం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కి నిధులను, ఎన్.టి.ఆర్ జలసిరి కి నిధులను కేటాయించడం జరిగినది.బడ్జెట్లో సగం డబ్బులు గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డి చెల్లించడానికి సరిపోతుందని వైసిపి పార్టీని ఎద్దేవా జ్యోతుల శ్రీనివాసు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు ఆశాజనకంగా బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి & పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్, ఆర్దిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తదితర మంత్రులకు, తెలుగుదేశం, జనసేన, బిజెపి శాసనసభ్యులకు ధన్యవాదాలను జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు.

## రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టాలెక్కించే బడ్జెట్: బొబ్బేపల్లి సురేష్



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు బడ్జెట్ పై మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. 2025 నుండి 2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. రెవెన్యూ లోటు ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. మూలధన వ్యయాన్ని 40,636 కోట్లు పెంచడం ద్వారా మౌలిక వసతులు పెరుగుతాయి రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయింది. ప్రణాళిక బద్ధంగా రూపొందించిన బడ్జెట్ 3,22359. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం కుటమీ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. దీపంతో పథకాలకు నిధుల కేటాయింపుతో పాటు మిగిలిన పథకాలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపు. తల్లికి వందనం పథకానికి ఈ ఏడాది నేను నుంచి అమలు చేసేందుకు ₹9,407 కోట్లు. అన్నదాతలకు భరోసానిచ్చేలా ఏడాదికి 20,000 ప్రతి రైతుకి సహాయం అందుతుంది. సాగునీటి రంగానికి 18019 కోట్లు. పల్లెలు పట్టుకొమ్మలు అన్న మహాత్ముని వాక్కు అనుసరిస్తూ గ్రామీణ అభివృద్ధికి 18,990 కోట్లు. జల్జీవన్ మిషన్ పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వం 2028 వరకు గడువు పొడిగించడం మన రాష్ట్రానికి ప్రయోజనకరమైన విషయం. ఆక్వారైతులకి విద్యుత్తు యూనిట్ 1.50 పైసలు చేయడం హర్షనీయం. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చయ్య నాయుడుకి అభినందనలు.

## నిషార్ అహ్మద్ మాటతీరు సిగ్గుచేటు..!

శతఘ్ని న్యూస్: మదనపల్లి, శనివార్మ్ మదనపల్లి ప్రెస్క్లబ్ నందు కూటమి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశ్యం పోసాని కృష్ణమురళి అరెస్ట్ గురించి మొన్న తెగ బాధపడిపోతూ మదనపల్లి వైసీపీ నాయకుడు నిసార్ అహ్మద్ మాట్లాడిన తీరుని చూసి షాక్ కి గురయ్యాము, పవన్ కళ్యాణ్ ఇంట్లో ఆడవారిని దారుణంగా సభ్య సమాజం సిగ్గు పడేలా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన పోసాని ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయిత, ఆరోగ్యం బాగాలేదు అంటే కూడా శివరాత్రి పండుగ రోజు అరెస్ట్ చేశారు ఇది కక్ష సాధింపు చర్య అంటున్నారు. ఏంటి సమాజానికి మీరు ఇస్తున్న సందేశం. ఒక రచయితకి తెలుగు భాష మీద ఎంత పట్టు ఉంటుంది, 65 ఏళ్ల వయసులో పోసాని మాట్లాడాల్సిన భాషా ఇది, మీ వైసీపి స్టాండ్ ఇదేనా, బూతులు మాట్లాడటమే మీ పార్టీ భావజాలమా, ఇలాంటి వారిని ఎంకరేజ్ చేయడం మే మీ సిదంతమా, అధికార మదంతో ఇష్టాన్సరము నోటికి వచ్చినట్లు వాగేసి, అధికారం పోయాక నేను రాజకీయాలు నుంచి తప్పుకుంటాను అంటే వదిలేయాలా. ఇలాంటి నీచులకు చట్ట ప్రకారం శిక్ష విధించి బుద్ధి చెప్పి, భవిష్యత్తులో ఇలాంటి తప్పులు చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయి అనే మెసేజ్ సమాజానికి ఇవ్వాల్సిన అవసరం లేదా. మీ వైసీపి లాగా బూతులు స్క్రిప్టులు ఇచ్చి ప్రెస్ మీట్లు పెట్టించాలా. గత 5 సంవత్సరాలు మీరు చేసిన అరాచకం, తప్పుడు కేసులతో హింసీచడం, బూతులుతో రెచ్చిపోవడం వల్లే ప్రజలు మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకు పరిమితం చేసారు. అయినా ఇంకా మీకు బుద్ధి రాలేదు, మనము చేసిన తప్పులు ఏంటి, ఎందుకు ప్రజులు ఎందుకు ఇంత దారుణంగా ఓడించారు అని సమీక్ష చేసుకోవడం మానేసి. ఇంకా అదే అహంకార ధోరణితో వ్యహరిస్తున్న వైసీపి పార్టీ ని ప్రజలు చీదరించుకుంటున్నారు, మొన్న ఇంకో వైసీపీ నాయకుడు ధృవద శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ గారి పై నిరాధారమైన ఆరోపణలు చేశాడు, కూటమి నుంచి 50 కోట్లు వస్తున్నాయి అని అన్నాడు, ఇలా ప్యాకేజ్, పెళ్ళిలు అని తెగ ప్రచారం చేశారు ఏమి అయింది జనసేనకి 100 స్ట్రైక్ రేటుతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు, నువు ఇంకో సారి ఇలా నోరు పారేసుకుంటే, రాష్ట్రంలో ఉన్న జనసైనికులు అందరూ తగిన బుద్ధి చెపాల్సి వస్తుంది, డిఫేమేషన్ కేసులతో వస్తాం జాగ్రత్త కబర్దర్ దువ్వాడ శ్రీనివాస్. 8. అసలు మిమ్మల్ని ఎవరు ఏమి చేయనక్కర లేదు, మీకు మీరే మీ చేష్టలతో సమాజానికి పట్టిన చీడ పురుగులులా మిగిలిపోతారు. 2029 ఎలక్షన్స్ తరువాత వైసీపీ పార్టీ భూస్థాపితం అవడం ఖాయం, మీ తొందర చేస్తుంటే అంతకి ముందే అయిపోయిన ఆశ్చర్యం లేదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని జగదీష్, పట్టణ కార్యదర్శి అర్జున, టిడిపి యువనాయకులు పసుపులేటి వినోద్ కుమార్, సోమశేఖర్, లిలకర్, డిస్ చంద్ర, సోను, నవాజ్, యాసిన్, ఉమా, సత్య, దినకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్: ఉప్పు వెంకటరత్తయ్య



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సమక్షంలో ఆర్థిక మంత్రి పయావుల కేశవ్ అసెంబ్లీ లో బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ఆనందదాయకమైనదని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టి ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య అన్నారు. ప్రజలు ఎప్పటినుంచో ఏదురు చూస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి కోసం రెట్టింపు స్థాయిలో నిధులు మంజూరు చేసినారని అయన ఆశాభావం వ్యక్తంచేశారు. గత కోన్ని సంవత్సరాలగా రైతులు కోరుకుంటున్నట్లుగా గుంటూరు ఛానల్ భూసేకరణ కోసం, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంనకు, నధులు అనుసంధానం కోరకు నిధులు బడ్జెట్లో కేటాయించిన సందర్భంగా రైతులు, ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారని వెంకటరత్తయ్య అన్నారు. పేద ప్రజల కోసం 25 లక్షలు ఆరోగ్య భీమా కు నిధులు బడ్జెట్లో మంజూరు చేయాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిర్ణయించడం గత ప్రభుత్వానికి కంటే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరికీ మరింత చేరువైనదని అయన తేలియజేశారు. గత ప్రభుత్వం అధికారాన్ని అనుభవించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయి అభివృద్ధికి నోచుకోని విధంగా గత పాలకులు చేసారని ఉప్పు వెంకటరత్తయ్య అన్నారు.

## బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన తోట ఓబులేసు, తోట రామమోహన్



శతఘ్ని న్యూస్: కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్దిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖ కు మరియు అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య భీమా, తల్లికి వందనం, దీపం పథకం ఇతర పథకాలకు నిధులు కేటాయించడం అదే విధంగా రైతాంగానికి ఉపయోగపడేలా వ్యవసాయ రంగానికి నిధులను కేటాయించడం పట్ల ఆర్దిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు జనసేన తోట ఓబులేసు మరియు యువ నాయకులు తోట రామమోహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 02 మార్చి 2025




## నియోజకవర్గాల సమావేశం..!

శతఘ్ని న్యూస్: నెల్లూరు, జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ సూచనల మేరకు మార్చి 14 పిఠాపురం చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సంబంధించి నెల్లూరు జిల్లా నుంచి కార్యక్రమానికి వెళ్లే ఏర్పాట్లు, బస్సుల వివరాలు, డివిజన్ల నుండి జన సమీకరణ తదితర అంశాల గురించి శనివారం కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## గుండ్లపల్లి రామచంద్రయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మాజీసర్పంచ్ గుండ్లపల్లిరామచంద్రయ్యనివాసంలో రాజంపేట నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మిత్రబృందంతో మర్యాదపూర్వకంగా కలిసి మేజర్ గ్రామపంచాయతీలోని కొంతమంది అగ్రవర్ణాల పెద్దల ఆధిపత్య ధోరణి పాలకుల కుట్రలను గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ బీసీల పట్ల చిన్నచూపు రాజకీయ పరంగా అణిచివేతకు పాల్పడిన సంఘటనలు పలు రకాల విషయాలతో పాటుగా రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

## ఎన్.టి.ఆర్ పెన్షన్ల పంపిణీ..!



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలంలో పలు గ్రామాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తలపెట్టిన వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వివిధ రకాల శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, పెన్షన్ క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందుతుందంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క సమర్థతతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన, కూటమి శ్రేణులు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్: గౌతం కుమార్



శతఘ్ని న్యూస్: ఉరవకొండ, కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి గౌతం కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య బీమా, పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతోపాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారు, అన్నదాతలకు భరోసానిచ్చేలా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా గౌతంకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖకు ఈ బడ్జెట్ లో రూ.18 వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రోడ్ నెట్వర్క్ పెంచే ప్రయత్నం మొదలు పెట్టారు. ఈ ప్రక్రియలో భాగంగా 4,300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా, ఇప్పటికే 3 వేల కిలోమీటర్ల మేర యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేశారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ ని జనసేన పార్టీ పక్షాన, పవన్ కళ్యాణ్ తరపున స్వాగతిస్తున్నాం" అన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే బడ్జెట్: చొప్పా చంద్ర శేఖర్



శతఘ్ని న్యూస్: అగమ్య గోచర స్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఊరటను ఇచ్చే బడ్జెట్. విమర్శలకు తావులేని బడ్జెట్ ఇది. ఎందుకంటే మన రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేసిన బడ్జెట్ ఇది. కొంతమంది విమర్శకులు ఒకటే ఆలోచించాలి గత ఐదు సంవత్సరముల పాలనలో మన రాష్ట్రంలో వ్యవసాయ రంగం పూర్తిగా కుంటుపడింది. అలాగే పట్టణ మరియు పల్లెలు అభివృద్ధి ఏమాత్రం జరగలేదు. విద్యా వ్యవస్థ కేవలం బడులకు వైసీపీ రంగులు వేయటంలోనే పరిమితమైంది. అలాగే పేద ప్రజలకు కేవలం తాయిలాలు తప్ప మౌలిక వసతుల కల్పన జరిగినది లేదు. ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం అందించిన ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగానికైతేనేమి, విద్యా వ్యవస్థల అభివృద్ధికైతేనేమి. నీటిపారుదల రంగానికి అయితే నేమి రోడ్డు రవాణా వ్యవస్థలకైతేనేమి. అలాగే పేద ప్రజల ఆరోగ్యం కోసం అయితే నేమి. ముఖ్యంగా పల్లెలు, పట్టణాల అభివృద్ధికైతేనేమి. చేతి వృత్తుల కుటీర పరిశ్రమలకు. భారీ పారిశ్రామిక విధానానికి మేలు కలిగేలా ఇలాంటి ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఒకటి నుంచి 12వ తరగతి వరకు చదివే పిల్లలకు ప్రతి ఒక్కరికి 15000 చొప్పున ఎంతమంది చదువుతున్న అంతమందికి ఇచ్చే విధంగా తల్లికి వందనం పథకం. అదే విధంగా రైతులకు ఊరట ఇచ్చే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతి రైతుకు ప్రతి సంవత్సరం 20,000 పెట్టుబడి సాయం అందించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా పేద కుటుంబాలకు ఊరటనుఇచ్చే విధంగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం ప్రతి ఒక్క కుటుంబానికి 25 లక్షల వరకు హాస్పటల్ ఖర్చు. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలతో ఈ బడ్జెట్ ను ప్రభుత్వం రూపొందించి ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలకు మంచి మాత్రమే చేస్తుందని మరొకసారి నిరూపించుకుందని ప్రజలకు మరియు పాత్రికేయ మిత్రులకు జనసేన పార్టీ తరపున చొప్పా చంద్రశేఖర్ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తెలపటం జరిగింది.

## అభివృద్ధి, సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దే బడ్జెట్: చందక అనిల్



శతఘ్ని న్యూస్: పార్వతీపురం, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025–26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయని జనసేన నాయకులు చందక అనిల్ అన్నారు. అమరావతి నిర్మాణం కోసం రూ.6000 కోట్లు, రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లు, వైద్య, విద్యా శాఖలకు రూ.23,260 కోట్లు, ఎన్టీఆర్ భరోసాకు రూ.27,518 కోట్లు, మత్స్యకారులకు భరోసా కింద రూ.450 కోట్లు కేటాయింపు జరగడం హర్షణీయం అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం, "తల్లికి వందనం" పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను, అన్నదాతలకు భరోసానిచ్చేలా, ఏడాదికి రూ.20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా "అన్నదాత సుఖీభవ" పథకానికి ప్రణాళికలు సిద్ధం చేయడం, సాగు నీటి రంగానికి రూ.18,019 కోట్లు కేటాయింపులు అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందని అభివర్ణించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా గ్రామీణాభివృద్ధికి రూ.18,890 కోట్ల భారీ కేటాయింపుల ద్వారా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందనుందని చందక అనిల్ అభిప్రాయపడ్డారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్ర ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవిర్భావ సభకు భారీగా తరలిరావాలని బొలిశెట్టి సత్యనారాయణ పిలుపు



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా మార్చి 14 తేదీన పిఠాపురంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు అందరూ రంపచోడవరం నియోజకవర్గ స్థాయిలోను భారీగా తరలిరావాలని రంపచోడవరం నియోజకవర్గ జనసేన పరిశీలకులు బొలిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్పీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కుర్ర రాజశేఖర్, లీగల్ సెల్ అధ్యక్షులు కాకి స్వామి, మండల పార్టీ అధ్యక్షులు పి.శ్రీను, త్రిమూర్తులు, రాజు, రాయుడు, సిద్ధు, కుప్పాల జయరాం, లోకేష్, రవి, సురేష్ తదితరులు హాజరయ్యారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 02 మార్చి 2025





